
మహాపూర్ణాహుతి పుస్తకమాల – 5

# సత్యయుగ పునరాగమనము



పండిత శ్రీరామశర్మ ఆచార్య

## మన యుగ నిర్మాణ యోజన

సఫలమగుగాక ! సఫలమగుగాక ! సఫలమగుగాక !

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 5

# సత్యయుగ పునరాగమనము

హిందీ మూలరచన :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ఠ

**పండిత శ్రీరామశర్మఆచార్య**

అనువాదము :

**డి.వి.ఆర్.మూర్తి,** చీరాల

ముద్రణ

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,

హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


1. తీసుకొనుటకు బదులు ఎందుకు ఇవ్వాల్సి వస్తోంది? 1

2. విభీషికల వెనుక దాగిన యదార్థత 7

3. మహా ప్రయోజనములకు శ్రేయోధికారులుగా తయారవ్వండి 13

4. సంవేదనల సరోవరమును ఎండిపోనివ్వవద్దు 19

5. సమస్యల లోతుల్లోకి వెళ్ళండి 25

5. సమగ్ర సమాధానం ః మనిషిపై దేవత్వ అవతరణతో 30

6. ఒకే ప్రత్యామ్నాయము - భావ సంవేదన 35

7. దానవత్వం కాదు దేవత్వాన్ని వరించండి 40


## సంక్షిప్తసారము


ఈ శతాబ్దము సమాప్తమవుతున్న తరుణములో ఇప్పటివరకు సాధించిన ప్రగతి చూసిన తరువాత ఒకే సత్యము అర్థమవుతుంది. అదేమిటంటే సంవేదనల యొక్క మూలములు (స్రోతము) చాలా వేగముగా ఎండిపోయి, మానవీయ అంతరాళము ఖాళీగా తయారయింది. భావసంవేదనలు ఎక్కడ జీవముతో వుండి, జాగృతమవుతాయో అక్కడ సత్యయుగ వాతావరణము దానంతటదే నిర్మించబడుతూ వుంటుంది. భావసంవేదనలతో నిండిన వ్యక్తి మాత్రమే సత్యయుగ రీతి-నీతులు అర్థము చేసుకోగలడు. దీని ఆధారముగా సంపదలను, సౌకర్యములను సదుపయోగము చేసుకొనుట సాధ్యపడుతుంది.

సమర్థత, కుశలత, సంపన్నతలకు ఈ రోజులలో అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడుతున్నది. ఈ మూడు రంగములలోనే నేడు వ్యాపించివున్న అరాచకత్వము వల్ల వుత్పన్నమైన కష్టములనుండి బయటపడాలనీ వ్యక్తి మరియు సమాజము గిల గిలా కొట్టుకుంటున్నది. **ఈ మూడింటిని మించిన నాల్గవశక్తి ఒకటి వుంది. అదే భావసంవేదన.** ఇది దైవీ అనుగ్రహ రూపంలో ఎప్పుడైతే మానవుని స్వచ్ఛమైన అంతరాత్మలో అవతరిస్తుందో దానిని అన్ని విధములా ధన్యము చేస్తుంది. ఈ

ఒక్క ఆధారముపైనే అనేకానేక దైవీతత్వములు ఉద్భవిస్తున్నాయి.

సత్యయుగము ఈ సంవేదనల జాగృతి, కరుణ వృద్ధి చెందినపుడే మళ్ళీ వస్తుంది. ఈ రోజులలో మనకు ఒకే ప్రత్యామ్నాయము వున్నది- భావసంవేదనల జాగరణ. ప్రతివ్యక్తి యొక్క భావసంవేదనలను ఉత్కృష్ట ఆదర్శములతో, ఉదాత్తముగా నిర్మించబడటమనేది ఒక్కటే ఉజ్జ్వల భవిష్యత్తుకు సునిశ్చితమైన ఆధారము. అప్పుడే ఈ విశ్వఉద్యానవనము పచ్చదనముతో, పండ్లు, పువ్వులతో నిండివుంటుంది.


**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/-లు     3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు     ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

**అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.**

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com




## 1. తీసుకొనుటకు బదులు ఎందుకు ఇవ్వాల్సి వస్తోంది?

క్రౌంచపక్షి యొక్క గాయములను- దు:ఖమును చూచి వాల్మీకి యందు కరుణ ఏ క్షణములో పొంగిపొరలిందో, అప్పటినుండీ ఆయన ఆదికవి రూపములో పరిణతి చెందాడు. ఋషుల అస్థిపంజరముల పర్వతములను చూచిన రాముని యందు కరుణ పొంగి ప్రవహించింది. ఆయన "నిశిచర హీన కరౌం మహి", రాక్షసులను పృథ్వి మీద ఉండ నివ్వను అని చేయి ఎత్తి ప్రతిజ్ఞ చేశాడు. వరదలు, భూకంపములు, దుర్భిక్షములు, మహామ్మారీ వంటి కష్ట సమయములలో హృదయహీనులు చూస్తూ వుండగలరేమో కానీ సహృదయత కలవారు తమ శక్తి కొలదీ సహాయము చేయడానికి త్వరపడుతారు. అలా చేయకపోతే అంతరాత్మయొక్క ప్రతాడనాలతో వారి

ఆత్మలు వ్యాకులమౌతాయి. కఠినాత్ములను నరపిశాచములు అంటారు. మానవ సమూహములలో ఇటువంటి వారి కొరతే లేదు.

వికాసము యొక్క చివరిమెట్టు భావసంవేదనలను పెంచే కరుణ యొక్క విస్తారములోనే వుంది. దీనినే అంతరిక ఉత్కృష్టత అని కూడా చెప్తారు. సంవేదనలు వుద్భవించినప్పుడే సేవా సాధనలు చేయగలుగుతాము. ధర్మ ధారణను న్విహించుట

ఇంతకంటే తక్కువలో సాధ్యపడదు. **తపశ్చర్య మరియు యోగసాధనల లక్ష్యము - అవసరమైన వారికి కావలసిన సహాయము అందచేయకుండా ఉండలేని దేవత్వమును సాక్షాత్కరింపచేసే సంవేదనలను జాగృతము చేయుట.** ఇవ్వడమనేది ఎవరి యొక్క సహజమైన నియతి మరియు ప్రకృతిగా వుంటుందో వారు పృథ్వీపై దేవతలుగా చెప్పబడతారు. దానిని అనుకరించే వివేకవంతులైన భక్తజనులు చాలా మంది కనిపిస్తారు.

ఇచ్చే స్వభావము కలిగిన ఆత్మల యొక్క సంఘటన-సమన్వయము ఎక్కడ జరుగుతుందో ఆక్షేత్రము స్వర్గమని చెప్పబడుతుంది. ఈ విధమైన ప్రదేశము భౌతికముగా ఎక్కడా లేకపోయినప్పటికీ, సహృదయము కలవారు, సేవాభావము కలవారు, ఉదార గుణము కలవారు మాత్రము స్వయముగా దేవమానవులుగా వుండటమేగాక వారి కార్యక్షేత్రమును స్వర్గతుల్యముగా, కాలానుగుణ్యమైన సత్యయుగ నమూనాగా మారుస్తారు.

మన కాలమును అభూతపూర్వమైన ప్రగతి శీలతకు చెందిన యుగముగా గర్వముతో చెప్పుకుంటాము. ఈ దృష్టితోచూస్తే విషయము సరైనదే, ఎందుకంటే ఈనాడు లభించే సుఖసాధనములు ఇంతకు ముందెన్నడూ మన వశము కాలేదు. జలయానము, వాయుయానము, మోటారు వంటి తీవ్రవేగము కలిగిన వాహనములు, తంతి, రేడియో, సినీమాలు, దూరదర్శన్



వంటి ప్రచార సాధనములు, ఇంతకు ముందు కనీసము ఊహకు కూడా అందలేదు. పరిశ్రమల ద్వారా పర్వతమంత ఉత్పాదనలు, సర్జరీ, అంగములను తిరిగి అమర్చుట వంటి సౌకర్యములు పూర్వము ఎక్కడవున్నాయి? విజ్ఞానము పౌరాణిక కాలమునకు చెందిన విశ్వకర్మను ఎక్కడో వెనుకకు నెట్టివేసిందని చెప్పవచ్చు.

బుద్ధివాదము యొక్క ప్రగతి కూడా తక్కువేమి కాదు . పురాతన కాలానికి చెందిన ఏకైక ధర్మశాస్త్రముతో పోలిస్తే ఈనాడు జ్ఞానము - అర్థశాస్త్రము, రాజనీతి శాస్త్రము, తర్కశాస్త్రము, సమాజశాస్త్రము, మనోవిజ్ఞానశాస్త్రము వంటి అనేకానేక శాస్త్రములు అసాధారణ రూపములో వృద్ధిచెంది - భవిష్యత్తులో ఇంకా ఎక్కువ అన్వేషణలు చేయాలని సంకల్పము తీసుకుంది. రాబోయే భవిష్యత్తులో మానవుని యొక్క విస్తృతమైన జ్ఞాన, విజ్ఞాన అన్వేషణ, పరిశోధనా సంస్థానముల, ప్రయోగశాలల ఉపలబ్ధుల ముందు, ప్రాచీన కాలమునాటి సమస్త ఉపలబ్దులు అల్పముగా గోచరిస్తాయి.

ఈ ప్రగతి ఈశ్వరుడు మరణించాడని లేదా ఆయనను చంపివేయాలని చెప్తోంది. ధర్మసంబంధమైన కొత్త వ్యాఖ్యల ప్రకారము ఇవి అన్నీ అంధవిశ్వాసముల కూర్పు గొంతు క్రిందికి దిగజారే నల్లమందు మాత్రమే. ఇక్కడ ఉపలబ్ధులు, ఆవిష్కారాల యొక్క సదుపయోగములు - దురుపయోగముల వివేచన జరుగుటలేదు. ఈ రోజులలో విభిన్న క్షేత్రములలో సాధించిన

ప్రగతి అసాధారణమైనది, అపూర్వమైనదనేది మాత్రము స్పష్టము. వికాసము యొక్క విస్తరణ ప్రతి మంచి-చెడు క్రమములో జరుగుతూ వుంటుంది. ఈ అర్థములోనే ప్రగతిశీలతను మనము స్వీకరించవలసి వున్నది. అయినప్పటికీ మనము చెప్పుకునే ప్రగతి తనతో పాటు దుర్గతి పాలుచేసే అనేక సుడిగుండాలను ఎలాగ, ఎందుకు ప్రోగు చేస్తూ వస్తున్నది అన్నది జవాబులేని ప్రశ్నగానే ఉన్నది.

ప్రదూషణ , యుద్ధోన్మాదము, ఆహార సమస్య, అపరాధముల వృద్ధి మొదలైన సమస్యలు హద్దులు దాటిపోతున్నాయి - అనారోగ్యము, దుర్బలత, కలహములు, యుద్ధములు, మోసముల వంటి దోషములు నిత్యజీవితమును, ఆలోచనలను ప్రచండమైన వికృతులతో ఎందుకు నింపుతున్నాయి? సమీప భవిష్యత్తులో పరిస్థితులు ఇలాగే కొనసాగితే, విపన్నతలు పెరిగి మహాప్రళయము లంటి వాతావరణము ఏర్పడవచ్చునని మూర్ధన్యఆలోచనాపరులు జోస్యం చెబుతున్నారు. వారు చెప్తున్న ప్రకారము గాలి, నీరు ఎంతటి విషపూరితమైనాయంటే అన్నీ మింగివేసే, నెమ్మదిగా జరిగే ఆత్మహత్యలని చెప్పవచ్చు. పెరుగుతూన్న ఉష్ణోగ్రతలవల్ల ధృవముల మంచు కరిగి సముద్రములో వరదలు వస్తే భూమిపై నివసించే వారంతా అందులో మునిగి మరణించే పరిస్థితి



ఎదురవుతుంది. వనముల నరికివేత, వేగంగా విస్తరిస్తున్నా ఇసుక ఎడారులు, భూమిలో మొలకెత్తే గుణము లోపించుట, ఎడాపెడా త్రవ్వి తీయబడుచున్న ఖనిజముల వల్ల ఉత్పన్నమవు తున్న పృథ్వియొక్క అసంతులన, ఋతువులలో ఆశ్చర్యజనకమైన పరివర్తనలు, పెరుగుతున్న ఆమ్ల వర్షములు, అణువికిరణములు, పెరుగుతున్న జనసంఖ్యకు అనురూపంగా పెరగని జీవన సాధనముల వంటి అనేకానేక జటిల ప్రశ్నలు మన ముందున్నాయి. వీటిలో వేనిని గురించి ఆలోచించినా తెలిసేదేమంటే నైతిక విలువలు లేకుండా పెరుగుతున్న ప్రగతి ఈ సమస్త భయానక సమస్యలకు కారణము. ఒక రూపాయి సంపాదించడానికి 100 రూపాయిలు నష్టపోవలసి వస్తే ఇది ఎటువంటి ప్రగతి?

ఆశ్చర్యమేమిటంటే ఇవన్నీ అసలు ఎందుకు, ఎలా జరుగుతున్నాయి ? వీటిని ఎవరు చేయిస్తున్నారు? ఇంత సరంజామాను ప్రోగుచేసుకుని అల్లాదీన్ యొక్క దీపాన్ని వెలిగించాలనుకునే ఈ చాతుర్యము ఎలా పొరపాటుపడింది. లక్ష్యము ప్రకృతిపై విజయము, కానీ జరిగిందేమిటంటే మూడు లోకములను మూడు అడుగులతో ఆక్రమించాలనే ప్రయత్నములో, తొట్రుపడి బెణుకుపట్టి మధ్యలోనే ఆగిపోయినట్లైంది. ముందు నుయ్యి, వెనుక గొయ్యి అనే స్థితి

ముందుకు పోనివ్వదు. పాము- ముంగీస అనే స్థితి వల్ల మింగలేము వెళ్ళగ్రక్కలేము.

పగిలిన కుండలో నీళ్ళు ఎక్కువ సేపు నిలవవు. జల్లెడలో పాలు పిండితే పాలిచ్చే ఆవును వేపేవాడు కూడా బాధపడుతుంటాడు. ఇటువంటి కొన్ని పొరపాట్లు మనిషివల్లకూడా జరుగుతున్నాయి. ఆ కారణము చేత అత్యంత శ్రమపడి కూడబెట్టుకున్న ఉపలబ్ధులను హస్తగతము చేసుకుని కూడా తీసుకోవడానికి బదులు ఇవ్వవలసి వస్తోంది. అయినప్పటికీ గుర్తుంచుకోవలసినది ఏమిటంటే ఈ అసమంజస పరిస్థితి ఎక్కువ కాలము నిలవదు. మానవుని బుద్ధి, ఉత్పన్నమైన సంకటముల కారణము వెతకలేనంత బలహీనమైన స్థితిలో లేదు, శాంతముగా ఆలోచించి సమాధానము వెతకలేనంత స్థితిలో లేదు.

పెద్దరికము తెచ్చుకోవడముతోనే సరిపోదు. దానిని సుస్థిరముగా వుంచుకొనుటకు సదుపయోగము ద్వారా లాభాన్వితులగుటకు తెలివితేటలు, జాగురూకత మరియు వివేకము అవసరము. భావసంవేదనలు నిండిన వ్యక్తి మాత్రమే సంపదల సదుపయోగము జరుగగల రీతి- రివాజులను అర్థము చేసుకొనగలడు. మన కాలములో ప్రజలు ఈ భావసంవేదనల మహత్తును మర్చిపోయారు. ఉపలబ్ధులు విపత్తులుగా మారడానికి ఇది కారణము.



## 2. విభీషికల వెనుక దాగిన యదార్థత

వైభవములను ఎంతైనా సంపాదించవచ్చు కానీ ఒంటరిగా జీర్ణించుకోలేము. మనిషికి వున్న పొట్ట పరిమితమైనది. సంపాదించినది మొత్తం తన పొట్టలోనే దాచుకోవాలనే కాంక్ష ఎంత తీవ్రముగా వున్నా అది సంభవము కాదు. పరిమితిని మించి తీసుకున్న ఆహారము, ఎంత రుచికరమైనదైనా విరోచనములు, వాంతులు, కడుపునొప్పి వంటి సమస్యలను తెచ్చిపెడతాయి.

శారీరక, మానసిక క్షేత్రములు రెండూ భౌతిక పదార్థ సంరచనపైనే ఆధారపడి వున్నాయి. అన్య పదార్థములకు వలెనే వాటికి కూడా కొన్ని హద్దులు, పరిమితులు వున్నాయి. జీవించి వుండుటకు, ఇష్టమైన పనులు చేయుటకు తగినంత ఊర్జ, సక్రియత మరియు సాధన సామాగ్రులు మాత్రమే కావాలి. దానిని ఉల్లఘించాలనే ప్రబలమైన వాంఛ వల్ల గట్లు త్రెంచుకుని ప్రవహించే వరదవల్ల వచ్చే అనర్థాలు సంభవిస్తాయి, నదియొక్క ఉన్మాదము కారణముగా చాలా నీరు వ్యర్థమై పోవడమేకాక పంటపొలాలు, ఊళ్ళు, నివాసాలకు ఎంతో నష్టము కలుగుతుంది. కావాలనుకుంటే నది యీ వ్యవహారమును తన అహంకారము - దర్పముల ప్రదర్శనక్రింద వర్ణించవచ్చు. కానీ వీనిని గురించి చర్చ ఎక్కడ వచ్చినా అక్కడ అది నిందింపబడుతూ వుంటుంది.

ఉపయోగించునే దృష్టి వుంటే కొద్ది సాధనాలతో కూడా పని

చక్కగా జరిగిపోతుంది. కాని అపవ్యయమునకు ఎటువంటి హద్దు లేదు. మర్యాదా లేదు. కావాలనుకుంటే ఎవరైన లక్షల రూపాయల నోట్లకట్టలకు నిప్పుపెట్టి, హోలి మంట జరుపుకుంటూ ఉత్సాహాన్ని పొందుతూ, ప్రసన్నతను కనపరచవచ్చు, కానీ ఇటువంటి అపవ్యయము చేయుటను తెలివైనవారు ఎవరు ప్రశంసించరు, సమర్థించరు కూడా. గొడ్డలితో కాలు నరుక్కునేందుకు సిద్ధపడే అతివాదమును విపరీతమైన ముఖస్తుతిపరులు - అదే సరియైన పని అని చెప్పవచ్చు.

వాసన మరియు తృష్ణలు అనే కందకము ఎంత లోతు, వెడల్పు కలిగినదంటే దానిని చదును చేయడానికి కుబేరుని, ఇంద్రుని సంపద కూడా తక్కువే అవుతుంది. తృష్ణ అనే ఇసుక ఎడారి మంటలు ఆపటానికి ఉన్న సాధనముల సామాగ్రి అనే కొంచెము నీరు సరిపోదు. అసంతృప్తి అలానే ఉంటుంది. కొంచెము అనుభవిస్తే ఇంధనము వేసిన మంటవలె కోరికలు రాజుకుంటాయి.

మనస్సు లో దాగివున్న ఐంద్రజాలకుడి గురించి ఏం చెప్పాలి? ఆతడు యక్ష, రాక్షసుల వలె అదృశ్యముగానే వుంటాడు, కానీ కౌతుకములను-కుతూహలములను ఎలా రేకెత్తిస్తాడంటే ఆ వ్యామోహము లో చిక్కుకున్న

మానవుడు దిక్కుతోచక అటూ - ఇటూ పిచ్చివానివలె



తిరగడములోనే తన ఆలోచనలను, సామర్ధ్యములను వినియోగిస్తాడు. తృష్ణ అనేది సముద్రము కంటే విశాలమైనది మరియు లోతైనది. దానిని భస్మాసురుడు, వృత్రాసురుడు, మహిషాసురుడు వంటి మహాదైత్యులే దాట లేక పోయారు. ఇక సాధారణ వ్యక్తి ఏ విధంగా సంతోషమును పొందగలడు.

దిగ్భ్రాంతి చెందిన మానవుడు తాను శరీరమే అని అనుకుంటాడు, ఎందుకంటే ప్రత్యక్షంగా అంత మాత్రమే కనపడుతుంది. మనస్సు అదృశ్యంగా వున్నప్పటికీ అది కూడా శరీరములోని ఒక అవయవమే. ఇది 11 వ ఇంద్రియముగా చెప్పబడుతుంది. వాసనలు- తృష్ణలు అనేబడే ఈ రెండు కలిసి ఆడే ఆట అనంతకాలము వరకు సమాప్తము కాకుండా వుంటుంది. సమస్యలతో, భవబంధాలలో బాధితుడైన జీవుడు చిత్ర విచిత్రములైన అభావము (లోటు) లను అనుభవిస్తూ, అసంతులనముతో, ఉద్విగ్నత, చింత, అనుమానముల బాధను భరిస్తూ వుంటాడు. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ఈ విధమైన అవాంఛనీయ ఉచ్చులలో ఇరుకున్న మానవుడు బయటపడేందుకు ఏమీ చేయకపోగా, కనీసము ఆలోచించే ప్రయత్నము కూడా చేయడు. పైగా అనాచారములకు సంసిద్ధుడై, అది అనర్ధకమైనా, అసహ్యించుకునేదైనా ఇతరులను కూడా అలానే చేయమని రెచ్చగొడతాడు.

ఇదే ఈనాడు మన కాలానికి చెందిన మానవుని తాత్త్విక పర్యవేక్షణ. మూర్ఖత్వము చెప్పేందుకు వినేందుకు మాత్రమే హాస్యాస్పదమైనది అంటాము. వాస్తవానికి అది ఎంత తీవ్రతను, ఆత్రుతను కలిగిస్తుందంటే దానిని ఆపుకొనుట పెద్ద పెద్ద వారికే కష్టం. ఈ ఉన్మాదమునకు సామూహికత కూడా తోడైతే అప్పుడు ఆ స్థితి ఒక విశాలమైన పిచ్చాసుపత్రి వలె వుంటుంది. అందులో రోగులు ఒకరినొకరు రెచ్చగొట్టుకుంటూ, పడేసుకుంటూ, ప్రోత్సహించుకుంటూ, క్రిందపడేసుకుంటూ, ఏడిపించుకోవటము వంటి చేష్టలలో నిమగ్నులైవుంటారు. వారంతా కేవలము హానిమాత్రమే కలిగించగలరు.

గీతాకారుడు నిజమే చెప్పాడు. ప్రపంచము నిద్రించి వున్నప్పుడు యోగి మెలకువగా వుంటాడు. అసంఖ్యాకమైన అవాంఛనీయతల అలలతో కలిసి ప్రవహించకుండా ఆశ్రయాన్నిచ్చే తీరాన్ని వెతుకుతున్నప్పుడు అంతుబట్టని ఈ పొడుపు సమస్యకు ప్రామాణికత సిద్ధిస్తుంది. వ్యాపించియున్న విధానాలను పక్కకు పెట్టి యదార్థతను అలవరచుకొనే ఉత్సాహము ఉరకలు వేయాలి, లేకపోతే మంచినీరు ఉన్న నదులు, కాలువల జలసంపద అంతా ఉప్పు సముద్రములో కలసిపోయి త్రాగడానికి పనికి రాకుండాపోతుంది.

ప్రస్తుతము అంతా పొగమంచుతో నిండివుంది. ఆకురాలు



కాలములో అన్నీ వైపులా రాలిన ఎండుటాకుల వలె ఎండిన వాతావరణము కనబడుతోంది. పతన, పరాభవముల యొక్క నగారా వినిపిస్తున్నది. భవిష్యత్తు అంతా అంధకారమయముగా కనిపిస్తోంది. మానవ సముదాయమంతా సామూహిక ఆత్మహత్యకు సిద్ధమైనదా అనిపిస్తోంది. ఎలుకలు, కుందేళ్ళ సంఖ్య అసాధారణముగా పెరిగి వాటికి తినడానికి, నివసించడానికి, వుండటానికి నీడ ఏమీ మిగలనప్పుడు అవి ఒక పెద్ద జలాశయమును చూసుకుని దూకి మరణించడానికి చాలా వేగముగా పరిగెడుతాయి. జరుగుతున్న గతి విధానాలను సమీక్షిస్తే ఎటువంటి తుఫాను ఉద్భవించబోతోందంటే మానవీయసత్తా, మహత్తు, సంపద మరియు ప్రగతి యొక్క సంచయములలో ఏ ఒక్కటీ దాని ఆఘాతము నుండి తప్పించుకోలేవు.

అహంకారపూరితులైన యాదవులు ఒకరితో ఒకరు కొట్టుకుని మరణించారు. వారిపై బయటనుండి ఎటువంటి వజ్రపాతము జరగలేదు. అగ్ని తను ఎక్కడ ఉద్భవించిందో ముందు ఆ స్థానాన్ని మండిస్తుంది. ఉద్దీపితమైన వాసనలు, అనియంత్రిత తృష్ణలు, ఉన్మాద స్థాయికి చేరిన అహంకారము యొక్క త్రిదోషాలు మహా మొసళ్ళ వలె మానవీయ గరిమను గుటకలేస్తు మ్రింగుతూవున్నాయి. అటువంటప్పుడు తప్పించుకునేందుకు ఏ కొంచెము కూడా ఆశ వుండదు. వర్తమాన కాలములో

ఉప్పొంగుతున్న అనాచారములనే తుఫానును చూస్తూవుంటే నిజంగానే మనము మహావినాశనము అనే ప్రళయకాల ప్రక్రియ వైపుకు చాలా వేగముగా పెరిగెడుతున్నామనిపిస్తుంది.

ప్రచండ ప్రవాహమును ఆపి వేయగలిగే సేతువును నిర్మించడం, జలధారలను కాలువల ద్వారా పంట పొలాలకు, తోటలకు మళ్ళించడానికి చేసే ప్రయత్నము చాలా శ్రమతో కూడినది, కష్టసాధ్యమైనది. కానీ పని చేసేవారు ఎప్పుడు ప్రాణాధికముగా తమ పురుషార్థమును, సృజన యొక్క సదాశయముతో కలుపుతారో అప్పుడు వారి ప్రయత్నములు తక్కువ చమత్కారములనేమీ చూపించవు. ఫరిహాద్, శిరి ప్రేమను పొందడానికి కొండలను పగులగొట్టి పొడవైన కాలువను నిర్మించడానికి ఒంటరి ప్రయత్నముతోనే సఫలీకృతుడయినాడు. భగీరథుడు లోకకళ్యాణము కొరకు గంగానదిని పృథ్విపై అవతరింపచేయడానికి ఒంటరి ప్రయత్నముతో ఒత్తిడి తేగలిగినప్పుడు, వ్యాపించియున్న అంధకారములపై చిన్నగా కనిపించే సూర్యుడే విజయమును పొందగలిగినప్పుడు, మానవునిలో ఉత్కృష్టత ఉదయిస్తే, ఎటు చూచినా భయంకరముగానే కనిపిస్తున్న ఈ వాతావరణము మొత్తం మారిపోతుంది.



## 3. మహా ప్రయోజనములకు శ్రేయోధికారులుగా తయారవ్వండి

కూలగొట్టుట, పడద్రోయుట, నాశనము చేయుట వంటి ధ్వంసాత్మక ప్రణాళికలలో, అనేకమంది మనస్ఫూర్తిగా తోడుగా, సాయము చేయడానికి సహజంగానే తయారైపోతారు. హోలిని మండించడానికి అవసరమైన కట్టెలను సేకరించడానికి ఎంతోమంది యువకులు, పిల్లలతో సహా ఒక పెద్ద సమూహము ముందుకు వస్తారు. ఆ కుప్పను రాజేయగానే చప్పట్లు కొడుతూ, కోలాహలమును సృష్టించేవారి కొరతేమీ వుండదు. కష్టము ఎప్పుడు వస్తుందంటే ఇంటికి కప్పువేయవలసిన అవసరము వచ్చినపుడు, పిలిచినా కూడా చుట్టు పక్కలవాళ్ళు విననట్లుగా వుంటూ, రకరకాల కారణాలు చెప్పి తప్పించుకుంటుంటారు. అప్పుడు ఆ పనిని ఎవరి శక్తి మేరకు వారే ప్రారంభించాల్సి వుంటుంది. ఠాగూర్ కవి నిజమే చెప్పారు. ఒక వేళ సత్ప్రయోజనముల దిశగా ఏమైనా చేయాలని, సిద్ధపడాలని అనుకుంటే - 'ఏక్లా చలోరే' (ఒంటరిగానే వెళ్ళు) - అనే నీతిని పాటించాలి. గీతాకారుని సలహా ప్రకారము ప్రపంచమంతా ఎప్పుడు హాయిగా మోహనిద్రలో జారుకుంటుందో అప్పుడు యోగి దానికి భిన్నముగా ప్రజలను సంరక్షించేదిశగా పరాక్రమమును కూడగట్టుకుంటూ మేలుకొనివుంటాడు.

గాఢమైన అంధకారమును ఎదుర్కొనుటకు అగ్గిపెట్టెలోని

ఒక వుల్ల తాను కాలిపోవడానికి సంసిద్ధమయ్యి సాహసంచూపినప్పుడు అది ఆరిపోయే లోపు దీపము తనను తాను వెలిగించుకొని జ్యోతిర్మయముగా మారుతుంది. అంతే కాదు, దీపావళి వంటి విశేష పర్వదినములలో ప్రజ్వరిల్లిన విశాల దీప సమూహముల వాహిని అనేక స్థానములలో మెరుస్తూ దృష్టి గోచరమవుతాయి. ఒంటరిగా ముందుకు నడిచేవారికి అపహాస్యము, విరోధములు ఎదురవుతాయి, కానీ ఎవరైనా స్పష్టముగా ఉచ్ఛస్తరీయ లక్ష్యము కొరకు పాటుపడుట మొదలుపెడితే వారికి తోడుగా సహకరించుటకు చాలా మంది దొరుకుతారు.

నిష్ఠతో కూడిన పురుషార్థములో అద్భుతమైన ఆకర్షణ వుంటుంది. మంచి-చెడు రెండురకాల ప్రయోగాలలోనూ దీని ప్రభావము కనబడుతుంది. ఎప్పుడు దొంగలు-ధూర్తులు, తిరుగుబోతులు- దురాచారులు, వ్యభిచారులు, మధ్యపానము చేసేవారు, మత్తుపదార్థములు సేవించేవారు, మోసకారులు అందరూ కలిసి తమ తమ సమూహములను తయారుచేసుకుంటూ వుండగా సృజన సంకల్పులు, ప్రామాణికత కలవారు, ప్రతిభాశాలురు చివరి వరకు ఏకాకులుగా వుండటానికి ఏ కారణమూ లేదు. భగీరథుడు లోకకళ్యాణము కొరకు గంగానదిని పృథ్విపైకి పిలిచినప్పుడు బ్రహ్మ- విష్ణువులు గంగను ప్రేరేపించి పంపించారు, ఆమెను ధరించుటకు శివుడు క్షణములో సిద్ధపడినాడు. నవసృజన కొరకు లగ్నమైన వ్యక్తులకు సహాయము



చేయుని వారు వుండటము అనేది జరగనే జరగదు. హనుమంతుడు, అంగదుడు, నలుడు, నీలుడు వంటి ఎలుగు బంట్లు, వానరులు కలిసి రాముని గెలిపించిన కీర్తిని పొందగలిగారు. అందువల్ల నవసృజనమనే కార్యక్షేత్రములో దిగిన యోధులకు సహాయము చేయుటకు అదృశ్యసత్తా భౌతికంగా కనిపించే సంఘటనలక్రమములో సహాయము చేయుటకు పరిగెడుతూ రాకుండా వుండుటకు కారణమే లేదు.

ఆపదలు ఈనాడు సురసలవలె నోళ్ళు తెరుచుకుని నిలబడి చూస్తూ వున్నాయి. రావణుని స్థాయిలో ఈనాడు ప్రభావము వుంది. ప్రచలనములో వున్న సుడిగాలులు, సుడిగుండాలు, తుఫానులు, వినాశకర సామర్థ్యము యొక్క నగ్నప్రదర్శనలో ఎటువంటి లోటునూ రానివ్వటంలేదు. వాసనలు, తృష్ణలు, అహంకారముల యొక్క ఉన్మాదము మహామ్మారి వలె జనులందరిని భ్రమింపచేస్తూ, వ్యాకులపరుస్తున్నది. నీతిని వెనక్కి తోసి దాని స్థానమును అనీతి ఆక్రమించుకుంది. ఇటువంటి విపత్తులు ప్రపంచమంతా ఉన్న జనసమూహములపై తమ తమ పద్ధతులలో, ఆకారాలలో వ్యాపించివున్నాయి. ఇటువంటి స్థితిలో 600 కోట్ల మానవుల ఆలోచనలను పరిష్కరించుట (బ్రైన్ వాషింగ్) ఎలా సంభవము ? తప్పుడు ప్రచారముల దిశాధారలను మార్చివేసే సంయోగము ఎలా లభిస్తుంది? మనకున్న చిన్నదైన కుంటుంబమునే నిర్వహించలేని స్థితిలో, కొత్త మానవుణ్ణి తయారుచేయుట, క్రొత్త ప్రపంచమును నిలబెట్టుట మఱియు

క్రొత్త భగవంతుణ్ణి ఆహ్వానించడం వంటి అసంభవమైన సృజన ప్రక్రియలలో విజయశ్రీని వరించి సాఫల్యత ఎలా పొందడం?

నిస్సందేహముగా సమస్యలు చాలా పెద్దవి. వాటిని దాటడము కూడా చాలా కష్టము అయినప్పటికీ ఈ సమస్త సృష్టిని సృష్టించి, వృద్ధి చేసి మార్చివేయగలిగే క్రియాకలాపములను తమ మనోవినోదముగా భావించి నిరంతరము అందులోనే రతుడై వుండే పరమసత్తా యొక్క సహయోగముపై విశ్వాసము ఉంచుకోవాలి. మానవునికి చిన్న పని కూడా చాలా పెద్దదిగా కనిపిస్తుంది. కానీ భగవానుని ఛత్రఛాయలో వుంటే ఏ పనీ అసంభవమని అనిపించదు. విషమ పరిస్థితులలో తన విశేష పాత్రను నిర్వహించుట కొఱకు ''సంభవామి యుగే యుగే'' అనే వచనమునకు ఆయన బద్ధుడై వున్నాడు కూడా. అటువంటప్పుడు ఈరోజులలో సమస్త ప్రపంచముపై ఆవరించియున్న ఆపద సమయములో ఆయన పరివర్తనా ప్రయత్నములు ఎందుకు గతిశీలముగావు? జరా జీర్ణావస్థలో మరణాసన్న స్థితిలో ఉన్నవారికి, నవజాత శిశువు వంటి పరివర్తనను, ప్రత్యావర్తనను తీసుకుని రావడము ఎవరికి ప్రియవినోదమో ఆయనకు ఈ చీకటిని వెలుగుగా మార్చి ప్రభాతపర్వమును తీసుకువచ్చుట ఏమి కష్టము?

ప్రామాణికత గల ప్రతిభలు యుగ పరివర్తనలో కనిపించే పాత్రను పోషించినా, వారి వెనుక అదృశ్యసత్తా యొక్క అసాధరణమైన యోగదానము వుంటుంది. తోలుబొమ్మల అందమైన అభినయము వెనుక ఆడించేవాని వ్రేళ్ళకు కట్టబడిన దారాలే ప్రధాన భూమికను పోషిస్తాయి. సర్వవ్యాపి యైన సత్తా నిరాకారుడే, కానీ సంఘటనలన్నీ కంటికి కనిపించే శరీరముల ద్వారానే జరుగుతాయి. దేవదూతలలో ఇటువంటి ఉభయ పక్షాల సమన్వయమే వుంటుంది. శరీరము మాత్రము మనుషులు చేసే పనినే చేస్తుంది, కానీ ఆ శ్రేయస్సుకు అధికారులైనవారికి మార్గమును చూపుట, అనుదానముల అభివర్షణ, ఉపనిషత్తులు దేనిని ''అణోరణీయాన్ మహతో మహీయాన్''అని చెప్పి పరిచయము చేసే ప్రయత్నము చేస్తున్నాయో ఆ మహాశక్తి ద్వారానే జరుగుతాయి.



విమానము కొఱకు అవసరమైన మార్గాలను ముందుగానే నిర్మించవలసి వుంటుంది. శాసనాధ్యక్షుల కొఱకు పరిశుభ్రమైన, సురక్షితమైన, ఉపయుక్తమైన స్థానమును ముందుగానే సిద్ధపరచవలసి వుంటుంది. ఏ మహా ప్రయోజనముకొఱకు పరమేశ్వరుడు ఈరోజులలో తన వంతు మహత్తర భూమికను పోషించుటకు సిద్ధమవుతున్నాడో, దాని శ్రేయస్సు ఎవరు జాగరూకతతో తమ వ్యక్తిత్వమును ఆ పరమసత్తాతో జోడించుటకు సిద్ధమయ్యేవిధముగా తయారు చేసుకున్నారో, ఆ ఆదర్శవాదులు మరియు ప్రతిభా సంపన్నులకే లభిస్తాయి. ఈ ఆవశ్యకతలను పూర్తి చేయుటనే ఎవరైనా యుగసాధన అని కూడా పిలుచుకోవచ్చు.

శరీరము మఱియు దానియొక్క శక్తులను మంచికి చెడుకి

ఎలా వాడబడుతున్నాయో చూస్తున్నాము. సమర్థత, కుశలత, మఱియు సంపన్నతలకు జయజయధ్వానములు చేయబడతాయి, కానీ దీనితోపాటే ఒప్పుకోవలసిన ఇంకొక విషయము ఏమంటే ఈ మూడు క్షేత్రములలో వ్యాపించిన అరాచకత్వము లాంటి సంకటములను ఉత్పన్నము చేసిందంటే దానిలోనుండి బయటపడటానికి వ్యక్తి మఱియు సమాజము విలవిల్లాడుతున్నాయి.

ఈ మూడింటి కంటే పైన నాల్గవ శక్తి ఇంకొక్కటి వుంది - అదే భావసంవేదన. ఇదే దైవీ అనుదానము రూపములో ఎప్పుడైతే మానవుని స్వచ్ఛమైన అంతరాత్మలో దిగుతుందో అప్పుడు దానిని ధన్యము చేస్తుంది. ఇది అంత:కరణతో జోడింపబడితే దానిని దేవదూత స్థాయికి తయారుచేస్తుంది. దానికి భౌతిక ఆకర్షణలనుండి, ప్రలోభములనుండి మఱియు ఒత్తిడులనుండి తన్ను తాను రక్షించుకోగలిగే సంపూర్ణ సామర్థ్యము వుంటుంది. ఈ ఒక్క ఆధారము వల్ల సాధకునిలో అనేకానేక దైవీతత్త్వములు నిండుతూ వుంటాయి.

యుగపరివర్తన యొక్క ఆధారములను ఒకే వాక్యములో వ్యక్త పరచవలసి వస్తే ఇలా చెప్పవచ్చు. రాబోయేరోజులలో క్రూరమైన స్వార్థపరత్వమును ఓడించి దాని స్థానములో ఉదార భావసంవేదనలను అంతఃకరణ యొక్క లోతులలో ప్రతిష్ఠించి, వృద్ధి పరచి, త్రవ్వి బయటకు తీయడం లేక బయటనుండి సంపూర్ణముగా తడిపి ముద్ద చేయవలసి వస్తుంది.



## 4. సంవేదనల సరోవరమును ఎండిపోనివ్వవద్దు

కూడబెట్టుకొనుట, అనుభవించుట అనే ఆశ -వ్యాకులత ఈ రోజులలో ఎటువంటి ఉన్మాద రూపములో లోకుల మానసములపై ఆవరించి వున్నదంటే ధనము మాత్రమే స్వార్థమును తృప్తి పరిచేందుకు ఆధారముగా ప్రతీతి పొందినది. ఇటువంటి స్థితిలో విపరీత మార్గములో నడిచే నిర్ణయము తీసుకున్నా అందులో ఆశ్చర్య మేముంటుంది?

మానవీయ దివ్య చేతన ఇటువంటి ప్రచలనను పాటించుట సర్వదా అవాంఛనీయము. పశు-పక్షులు, క్రిమి-కీటకాలు కూడా ఈవిధముగా చేయవు. అవి శరీరమునకు అవసరమైన సామాగ్రి లభించిన తరువాత ప్రకృతి సూచించిన కార్యములలో నిమగ్నమౌతాయి. అందులో వాటి స్వార్థమేమీ సాధించబడదు, కానీ విశ్వవ్యవస్థను సునియోజనము చేయుటలో కొంత యోగదానము లభిస్తుంది. కూడబెట్టుటలో కానీ అతిగా అనుభవించుటగాని జరగదు. సింహము, పులి వంటివి కూడా కడుపు నిండితే తన సమీపములో తిరుగుతున్న చిన్న జంతువులను కూడా ఏమీ చేయవు.

సాధనములను సమకూర్చుకుని అనుభవించుటలో మనిషికి విశిష్టత లేదు. అతని కొఱకు కొన్ని పెద్ద కర్తవ్యములు

నిర్ధారింపబడివున్నవి. అతను సంయమనము, సాధనలద్వారా ఏవిధముగా ఆత్మను పరిష్కరించు కోవాలి అంటే, దాని ఆధారముగా విశ్వ ఉద్యానవనమునకు (తోట) మాలిగా మారి సర్వత్రా శోభాయమానమైన, సౌందర్యపూరిత వాతావరణమును నిర్మించాలి. మిగతా ప్రాణులు తమ స్వభావమునకు అనురూప మైన గతివిధానములనే ఆచరిస్తే , అనావశ్యకమైనవాటిని ప్రోగుచేసి, విశృంఖలముగా అనుభవించడము కొఱకు ఆతురతతో వ్యాకులపడుతూ అడుగడుగునా అనర్థాన్ని సంపాదించుకుంటూ, తిరుగేటంత వివశత్వము మనిషికి ఎందుకు ఏర్పడింది.

లోతుగా తరచి చూస్తే ఈ విపరీత విధానాలకు కారణము అర్థమవుతుంది. భావసంవేదనల ప్రవాహములు ఎండిపోవుట వలన ఎండిపోయిన సరస్సు యొక్క శుష్కత మిగిలివున్నది. దీనినే చేతనాక్షేత్రము యొక్క కఠోరత లేక రసహీనత అని కూడా చెప్పవచ్చును. ఈప్రకారము ఉత్పన్నమైన సంకీర్ణ స్వార్థపరత్వము కారణముగా కేవలము తమ భోగము, వైభవము మాత్రమే సర్వస్వమని తోస్తుంది. దాని తరువాత కూడా ఏదో ఉన్నదనేది తోచదు. ఇతరులకు సేవ, సహాయము చేయుట ద్వారా కూడా ఆత్మసంతోషము, లోకసన్మానము వంటి ఉపలబ్ధులు సంపాదించవచ్చు అనే విషయము ఊహకు కూడా అందడం లేదు. కళ్ళు పాడైపోతే పగలు కూడా చీకటిగానే ఉంటుంది. చెవులపొర



చిరిగిపోతే శబ్దములు వినపడవు. అనర్థములను కలుగచేసే స్వార్థమే సర్వమూ అని ఎవరికి అనిపిస్తుందో వారికి కళ్ళు, చెవులు పనిచేయని స్థితి చాలా ఉపయోగపడుతుంది.

శరీరము నుండి చేతన వెళ్ళిపోగానే కేవలము శవమే అక్కడ పడివుంటుంది. దానిని తగలెట్టకపోతే అది క్రుళ్ళిపోయి, అసహ్యించుకునే వాతావరణమును ఉత్పన్నము చేస్తుంది. శరీరమునందు చేతన ఎప్పటివరకు వుంటుందో అప్పటివఱకు అది శరీరాన్ని సుందరముగా, సమర్థవంతముగా వుంచుతుంది. చేతన పోయిన తర్వాత నిర్జీవులు, రసవిహీనమై, కఠోరముగానే ఉంటారు. చనిపోయిన వానికి పక్కనే కూర్చున్న స్వజనుల, ఆశ్రితుల విలాపములు కూడా వినిపించవు, వారిపట్ల కొంచెము కూడా దృష్టి వుండదు. అసలు వారితో దూరపు సంబంధముకూడా లేనట్లే ప్రవర్తిస్తుంది. భావసంవేదనల ఉద్గమ స్థానము ఎండిపోతే మానవుడు కూడా ఇటువంటి అసహ్యకర స్థితికి చేరుకుంటాడు. తన యొక్క మంచి -చెడు కూడా అతనికి తోచదు, అటువంటప్పుడు ఇతరులకు సేవ-సహాయము చేయాలనే ఉత్కంఠత కలిగే ప్రశ్నేలేదు.

జీవించినవారి, మరణించినవారి ప్రపంచములు వేర్వేరు. మరణించినవారు శ్మశానములలో, సమాధులలో ఉండి అటువైపునుండి వెళ్ళేవారిని భూత-ప్రేతముల వలె భయపెడుతూ-

వెళ్ళగొడుతూ వుంటారు. జీవించివున్నవారు అటువంటి పోకిరి పనులు చేస్తారా ? వారికి కావలసినవి సంపాదించుకొనుటలోనే వారు నిమగ్నమై వుంటారు. ఈ రోజులలో సంవేదనాహీనులు ప్రేతముల వలె, సంవేదనాశీలురు జీవించివున్నవారి వలె క్రియాకలాపాలను చేయుట ప్రత్యక్షముగా చూడవచ్చు.

కరుణ ఉద్భవించకపోతే ఇతరుల పరిస్థితి, ఆవశ్యకతల గురించిన అనుభూతి కలుగదు. దీని అభావము (లేమి) వల్ల కణ్ణలను చీల్చడము మఱియు నిరపరాధులను ముక్కముక్కలుగా చీల్చడము ఒకేవిధముగా అనిపిస్తుంది. ఇతరులతో అన్యాయముగా ప్రవర్తించుట, సతాయించుట, శోషణచేయుట కొంచెము కూడా అనుచితముగా అనిపించదు. భావనల లేమి మూలముగా మనిషి అంతరాళము బండఱాయివలె రసహీనముగా - కఠినముగా మారుతుంది. భావసంవేదనా శూన్యులైనవారిని నర-పశువులు అని కూడా పిలవలేము, ఎందుకంటే మానవునితో పోలిస్తే అసమర్థత కలిగిన వాటిగా, వికసించనివిగా పరిగణింపబడిన పశువులకు కూడా తమ తమ మర్యాదలుంటాయి, ప్రాకృతిక క్రమశిక్షణకు వ్యతిరేకముగా ఒక అడుగు కూడా వేయవు.

భావ, శ్రద్ధా విహీనులైనవారికి నర-పిశాచములు, బ్రహ్మరాక్షసులు, మృత్యుదూతలు, దుర్దాంత దైత్యులు వంటి



పేర్లలో ఏదో ఒకటి ఎన్నుకోవాలి. ఎందుకంటే వారి అహంకార - వికారాలు ఏ స్థాయిలో ఉంటాయంటే ఇతరుల వికాసము, వినాశనముతో ఉత్పీడన మఱియు అభివర్ధన మొదలైనవాటితోనూ ఎటువంటి సంబంధము ఉండదు. వారికి స్వ అనేదే సర్వస్వముగా వుంటుంది. వారికి కనుక అవకాశము దొరికితే రాక్షసుడైన హిరాణ్యాక్షుని వలె ప్రపంచ సంపద నంతటిని చుట్టచుట్టుకుని పరిగెత్తి పారిపోయి, వృధా అయినా సరే సముద్రములో దాచుకుంటారు. ఇతరులను పరాయివాళ్ళు అనుకునేవారు అందరికీ అనర్థమును కలుగజేస్తారు. గడిచిన రోజులలో అలానే జరిగింది. ఈ సృష్టిలో వేరే జీవులు కూడా వుంటాయి, వాటిని కూడా జీవించనివ్వాలి అనే విషయము స్వార్థపరులైనవారికి గుర్తురాదు. అంతా తమకొఱకే మూట కట్టుకోవాలి, మ్రింగివేయాలి అనేది మానవ జీవిత విశిష్టత కాకూడదు.

ప్రస్తుతము లెక్కలేనన్ని సమస్యలు వున్నాయి. సమస్యలు, సంకటములు, యుద్ధములు వీటికి అంతము లేదు. ఇవన్నీ ఎందుకు వుత్పన్నమౌతున్నాయి? వీనినుండి ఎలా బయటపడాలి? దీనిని గురించి ఆలోచిస్తే ఒకటే పరిష్కారము కనపడుతుంది. తమవరకే లేక కొద్దిమందికి మాత్రమే పరిమితమయ్యేవారు ఇతరుల చింతలను గురించి ఆలోచించరు మఱియు ఉదారమైన న్యాయనిష్ఠను ప్రదర్శించలేరు. ఇటువంటి స్థితిలో అనాచారము తప్ప ఏమీ జరగదు. ప్రతిఫలముగా అనేకానేక సంకటములు

ప్రత్యక్షమౌతాయి. ఈ దుష్ప్రవృత్తి కనుక బహుసంఖ్యాకులైన ప్రజల ద్వారా పాటించబడితే అది వాతావరణమును క్షోభింప చేయకుండా ఊరికే ఉండదు.

సంవేదన ఆత్మీయత రూపములో వికసింపబతుంది, అప్పుడు మనిషి ఇతరుల దుఃఖమును తన దు:ఖముగా, ఇతరుల సుఖమును తమ సుఖముగా భావించగలుగుతాడు. సహానుభూతివుంటే, ఇతరుల అధికారములను అపహరించుట లేదా ఇతరులను పీల్చివేసి వేటాడటము అనేవి చేయడు. ఇటువంటి ప్రచలన వ్యవహారములోకి వస్తే దుర్వ్యవహారములు జరగవు. వాటి బాధ కూడా అందరికీ తప్పుతుంది.

సాధారణముగా అందరు తన యొక్క, తనవారి యొక్క హితమునే కోరుకుంటారు. ఈ ఆత్మభావము సువిస్తృతమవుతూ, జనసముదాయ మంతటిని తన ఒడిలోకి లాక్కోగలిగితే, అన్యప్రాణులను కూడా తన కుటుంబ సభ్యులుగా, తనలానే భావించగలిగితే, నిరంతరము అలా ఆలోచించడము కనుక సాధ్యపడితే సుఖశాంతుల మార్గము సుగమమౌతుంది. కేవలము ఆతృత, కఠినత్వము వంటి అనాచారములే ఇటువంటి దుష్ప్రవృత్తుల వైపు ప్రేరేపిస్తాయి, ఫలితముగా అగణితమైన సమస్యల పరికరములు తయారవుతాయి. సజీవ భావసంవేదనలు సక్రియముగా వుంటే సృజన మఱియు సహయోగము ఆధారముగా ఉత్థాన కళ్యాణ సుయోగములు సర్వత్రా సాధ్యపడతాయి.



# 5. సమస్యల లోతుల్లోకి వెళ్ళండి

ప్రస్తుతం అన్నిటికంటె పెద్ద తాత్కాలిక సమస్య - సమాజాన్ని ఆవరించియున్న ఆపదలను ఏవిధంగా అధిగమించాలి? ఉజ్వల భవిష్య సంరచనకు ఏమి చేయాలి? తద్వారా ఆపదలులేని, సువికసిత జీవనాన్ని ఎలా సాధించాలి?

సామాజిక వేత్తలు ప్రస్తుత కష్టాలకు పేదరికమే కారణమని చెబుతున్నారు. ఈ నమ్మకంవల్లనే సాధనాలు, సౌకర్యాలను అధికంగా ఉత్పత్తి చేయాలని ఆలోచన జరుగుతోంది. అప్పుడు కావలసిన సుఖసాధనాలు అందుబాటులో ఉండడంవల్ల అందరూ ప్రసన్నంగా ఉండగలుగుతారు. ఇంకా లోతుగా వెళితే నిరక్షరాస్యత, దారిద్ర్యం, అనారోగ్యాలను ప్రముఖ కారణాలుగా లెక్కించవచ్చు. వీటి నివారణ కోసం నూతన నీతిని నిర్ధారించవలసిన ఆవశ్యకత కూడా ఉన్నది. అయితే వస్తుస్థితిని తెలుసుకోకుండా వాస్తవిక విఘ్నాల లోతువరకు వెళ్ళకుండా చేసిన లేదా చేస్తున్న ప్రబల ప్రయత్నాలు తమ కర్తవ్యాన్ని నిర్వహించలేవు.

దారిద్ర్యాన్నే తీసుకోండి. మనిషియొక్క శారీరక మానసిక సామర్థ్యం ఎంత గొప్పదంటే దాని ఆధారంగా తనదేకాక తన పరిధిలోని అందరినీ చక్కగా పోషించి మిగిలిన దానిని సమయానుకూల అవసరాలను తీర్చే పుణ్య పరమార్థంలో వినియోగించవచ్చు. ప్రగతిని సాధించిన వారిలో అనేకమందికి పితృసంపదగానీ, ఇతరులనుండి లభించిన సహాయం కానీ లేదు.

అయినా కూడా వారు తమ మనోబలంతో, శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో విజయాన్ని సాధించారు. ఇది ఒక గారడీలాగా కనిపిస్తుంది.

నిజానికి ఈ విజయాల వెనుక ఒక రహస్యం దాగి ఉంటుంది. వారు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని, సరియైన దారిలో పయనించి, నియమిత ప్రయత్నాన్ని చేశారు. సద్గుణాలు, సత్ప్రవృత్తులు ఎవరిలో ఎక్కువగా ఉంటే వారికి ప్రజల సహకారం కూడా అధికంగా ఉంటుంది. పనికిరాని దరిద్రులను కూడా ఈ విద్యను అనుకరించుటకు ఒప్పించగలిగితే, అప్పుడు వారు తమ నిర్లక్ష్యము, బద్ధకము, దీనత్వము, హీనత్వముల కుబుసములను వదిలివేసి, అభీష్ట దిశలో తమ శక్తితోనే హర్షణీయమైన, మెచ్చుకోదగినంత సాధించగలుగుతారు.

దీనికి విరుద్ధంగా బయటనుండి వచ్చే దానాలమీదే ఆధారపడితే, లభించేది చిల్లుపడిన కుండలో పోసిన నీటిలాగే వ్యర్థమైపోతూనే ఉంటుంది. ఎటువంటి శ్రమ చేయలేరు. దుర్వ్యసనాలకు బానిసలవుతారు. ఆకాశం నుండి వర్షించే కుబేరుని సంపద కూడా అయోగ్యుల చెంత నిలువదు. వాంఛించిన అనుదానాలు లభించవు.

నిరక్షరాస్యతకు పుస్తకాలు, నోటు బుక్కులు, పెన్నులు లభించకపోవడం, ఎంత నిష్ఠురమాడినా ఎవరూ చెప్పడానికి సిద్ధంకాకపోవడం కారణంకాదు. విద్య గొప్పతనం మీద అవగాహన లేకపోవడం, అందుకు ఉత్సాహం చూపకపోవడం అసలు



కారణం. వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటుచేయబడిన పాఠశాలలో విద్యార్థులు లేక ఖాళీగా పడి ఉంటున్నాయి. నియమించబడిన ఉపాధ్యాయుడు నకిలీ హాజరుపట్టీ తయారుచేసి ఉత్తిచేతులతో తిరిగివెళ్తున్నాడు. ఆ ఉత్సాహమే ఉంటే జైళ్ళల్లో ఇనుప తలుపులు పలకలుగా, కంకర రాళ్ళే కలంగా తయారుచేసుకుని పండితులుగా తయారైనవారు ఎందరో ఉన్నారు. మనస్సు ఉత్కంటగా ఉంటే సహాయకుల సహకారం కూడా తక్కువేమీ ఉండదు.

సామర్థ్యాన్ని వ్యాయామశాలలోనో లేదా టానిక్కులు అమ్మే దుకాణాల నుండో పొందలేము. సంయమనం, సాధన, ప్రణాళికాబద్ధ దినచర్యతోనో అభీష్టసిద్ధిని సాధించగలం. ఇతరుల రక్తం మన శరీరంలోకి ఎక్కించుకున్న తరువాత కూడా దాని ప్రయోజనం కొంత సమయం వరకు మాత్రమే ఉంటుంది. మన వ్యక్తిగత రక్త ఉత్పాదన వ్యవస్థ సరిగా ఉంటేనే పని జరుగుతుంది.

అధిక సంపాదన, అధిక వితరణకు చేసే బాహ్య ప్రయత్నాలన్నీ మనిషి యొక్క విశ్వాసం ఉన్నత స్థితికి చేరుకున్నప్పుడే విజయవంతమవుతాయి. జరిగే పొరపాటు ఏమిటంటే మనిషి దీనుడుగా, బలహీనుడుగా అసహాయుడుగా, అసమర్థుడుగా భావించడం జరుగుతుంది. అలవాట్లలో మార్పు తేవడానికి బదులు అధిక సంపాదనకు ప్రణాళికలు వేసుకుంటూ ఉంటారు. దీర్ఘకాలమైనాకూడా పరిస్థితి యథావిధిగానే

ఉంటుంది. ఏదో మౌళిక పొరపాటు జరుగుతున్నదని అప్పుడు గుర్తిస్తాడు.

సాధారణ ప్రజలలో ధనసంపదే ప్రగతికి ఆధారం అనే భ్రమ కూడా ఉంది. ధనికుల డాబు, దర్ప వేషధారణ, భోగవిలాసాలను చూసి వారు సుఖంగా, సమున్నతంగా ఉన్నట్లు కనబడటమే ఈ భ్రమకు కారణం. అయితే వారి పైపై మెరుగులు తీసిచూస్తే లోపల ఒక అస్థిపంజరము ఏదో విధంగా శ్వాస తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈర్ష్య అనుమానాలనుండి తమ మరియు తమవారి దుర్వ్యసనాలు, దుర్గుణాలస్థితి వారిని పూర్తిగా దిగజార్చాయి. ఈ స్థితి వారిని సాధారణ నాగరికులకంటే ఎక్కువ ఉద్విగ్నంగా, హీనులుగా, చింతాగ్రస్తులుగా తయారు చేస్తూ ఉంటుంది. జీవన ఆనందాన్ని అపహరిస్తున్నాయి.

వెనక్కి తిరిగి చూసుకుంటే విద్య, సంపద, విజ్ఞానం ఇంత చమత్కారంగా అభివృద్ధి చెందనప్పుడు మనిషి ఇప్పటికన్నా ఆరోగ్యంగా సుఖంగా, సంతోషంగా కలసిమెలసి ఆనందించేస్థితిలో ఉండేవాడు. పెరిగిన సంపద మనిషి లక్షలాది సంవత్సరాలు శ్రమించి దూరదృష్టితో ఆర్జించిన సభ్యత, సంస్కారాలను కూడా లాక్కున్నది.

ఇక్కడ సుఖ సాధనాలు దుర్గతికి కారణాలని చెప్పడంలేదు. కాని వాటి సద్వినియోగం జరిగితే పరిస్థితి, సాధనాలు తక్కువగా



ఉన్న ఆనాటికంటే బాగా ఉండేదని మాత్రమే చెబుతున్నాము. ఆనాడు వికసించిన భావచేతన ఆధారంగా స్వల్పంగా ఉన్న సాధానాలను కూడా శ్రేష్ఠతమంగా ఉపయోగించుకొని తమతో పాటు అందరినీ, వాతావరణాన్ని సమృద్ధంగా, సమున్నతంగా తయారుచేయడంలో విజయం సాధించేవారు. అలాంటి వాతావరణమే సత్యయుగంగా పిలవబడుతోంది.

ఎంతో సాధించామని చెబుతున్న ప్రగతియొక్క విశాలసరంజామా లభిస్తున్నాకూడా భయానకమైన వాతావరణం ఎందుకు తయారైంది? లోతుగా ఆలోచిస్తే బుద్ధి భ్రమే ఈ అనర్ధానికి కారణమనే విషయం అవగతమవుతుంది. మరి బుద్ధిని దూషించాలా? కాదు. అది భావసంవేదనల ఆధారంగా నిర్ధారించబడుతుంది. భావనలలో నీరసం, కౄరత్వం లాంటివి కలిస్తే ద్రావక సరోవరంలో ఏది పడినా చూస్తూ చూస్తూనే దాని స్వతంత్రశక్తి కాలి దానిలోనే కలసిపోతుంది. భావసంవేదనలు విషపూరితం కావడం, ఆ రంగం వికృతంగా తయారవటమే సమృద్ధి, నైపుణ్యం వికసించి, విస్తరించినా అన్ని రకాల ఆపదలకు మూలకారణం. మూలంలోనే మార్పు తేవాలి. కుళ్ళిన బురదమీద తేలే నీళ్ళుకూడా త్రాగడానికి పనికిరావు. దుర్భావనలతో దుర్బుద్ధే ఉదయిస్తుంది. దాని ఆధారంగా దుర్గతి కాక మరేమీ లభించదు కదా!

# 6. సమగ్ర సమాధానం ః మనిషిపై దేవత్వ ఆవతరణతో

పదార్థ సంపద ఉపయోగం ఎంత గొప్పగా ఉన్నా వాటిని దుర్వినియోగం చేస్తే అమృతంకూడా విషంగా మారుతుంది. కలం తయారుచేయడానికి ఉపయోగించే చాకు ఎవరి ప్రాణాలనైనా తీయడానికి కూడా కారణం  కావచ్చు. బలం, సంపద, విద్యా విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. సద్వినియోగం చేసేవారి సద్బుద్ధి జాగృతమై ఉన్నప్పుడే వాటి సత్పరిణామాలను చూడగలుగుతాము. నీతిపట్ల, సమాజం పట్ల నిష్ట కలిగి ఉంటే చాలదని ఇక్కడ గుర్తించాలి. భావసంవేదనల పావన ప్రవాహమే మంచి - చెడుల ఆటుపోటులను తీసుకొస్తూ ఉంటుంది.

సాధారణంగా అందరి మస్తిష్కం సరిగానే ఉంటుంది. పిచ్చివాళ్లు, వెర్రివాళ్ళ సంఖ్య పరిమితంగానే ఉంటుంది. మరి మంచి మస్తిష్కం ఆదర్శవాద ఉత్కృష్టతను ఎందుకు ఆశ్రయించదు? దానికి అనార్థాలే ఎందుకు స్ఫురిస్తూ ఉంటాయి? సదుపాయాలు, ప్రసన్నత, ప్రగతిలాంటి మంచి ప్రవృత్తులు చాలా దూరంగా ఉంటున్నాయి. దానికి విరుద్ధంగా సంకటాలు, ఆపదలు, భయోత్పాతాలే ఉత్పన్నమవుతూ వస్తున్నాయి. దీనిని తెలుసుకోవాలంటే భావసంవేదనల లోతుకు వెళ్ళాలి. అంతఃకరణలో శ్రద్ధ, సంవేదనల శీతలత్వం, సరసత్వం నిండి ఉంటేనే సదాశయవాతావరణం తయారవుతుంది. అంతఃశ్రద్ధ అనే రాణి



ఆజ్ఞల కోసం ప్రతిక్షణం ఎదురుచూసే ఒక దాసి మనస్సు.

దేవ మానవులలో ప్రతిఒక్కరూ తమ సదుపాయాలను, కోరికలను అణచుకొని తద్వారా మిగిలిన దానిని ఉదాత్త ఆశయాల సముచ్చయము అనబడే భగవంతుని చరణాల వద్ద సమర్పించవలసి వచ్చింది అనేది స్పష్టం. లోక కళ్యాణంకోసం, ఆత్మిక సంస్కరణ కోసం తమ శక్తిలోని అణువణువు సమర్పించవలసి వచ్చింది. ఈ మూల్యాన్ని చెల్లించిన తరువాత ఎవరికైనా సరే దైవీ అనుగ్రహం మరియు దానిద్వారా వికసించే అత్యున్నత వ్యక్తిత్వం లభిస్తుంది. దీనినే మహనీయస్థితి అంటారు. ఈ శ్రేష్టత్వాన్ని చరితార్థం చేసుకునే వారినే దేవమానవులు, దేవదూతలు అంటారు. వారి ప్రబల శ్రమ ఆధారం మీదనే శాంతిమయ వాతావరణం తయారవుతుంది. ప్రపంచం అంతా సుందరంగా, సమున్నతంగా తయారవుతుంది.

తాత్విక దృష్టిలో ఈ  ప్రగతిశీలత, కుటిలత్వం వైపు ఉండే బుద్ధివాద మనస్తత్వానికి ఏ మాత్రం నచ్చదు. ఇందులో వారికి ప్రత్యక్షంగా నష్టమే కనిపిస్తూ ఉంటుంది. తమకు మరియు ఇతరులకు ఏ కొంచెం లభించినా దాన్ని మొత్తంగా మింగివేయడం లేదా చిందర వందరగా పడవేయడమనే ఏకైక భౌతిక దృష్టి కోణము జనమానసాన్ని ప్రముఖంగా ఆక్రమించుకున్నది. సంకీర్ణ స్వార్థపరత్వము, విచ్చలవిడిగా అనుభవించాలి అనే కోరికలను ఉత్పన్నము చేస్తుంది. వాటి ప్రేరణతోనే క్రూరత్వం ఉదయిస్తుంది. ఏ స్థాయి అనాచారములైనా చేసి సర్వము స్వాహా చేసే శిక్షణ

ఇస్తుంది. ఈ పరిస్థితి ఇచ్చిన వరమే క్రూరత్వం. అనవసర సంపాదనకు, అవాంఛనీయ భోగాలను అనుక్షణం అదే ప్రేరేపిస్తూ ఉంటుంది. ఈ మానసికస్థితి ఎక్కడ ఉంటే అక్కడ చిత్రవిచిత్రమైన ఆపదలు, కలహాలు ఉత్పన్నమవుతూ ఉంటాయి. ఈ మానసిక స్థితిని ఇతరత్రా కుటిలత్వం, నాస్తికతను పెంచేదిగా లేదా వినయాన్ని, దక్షతను అంతం చేసే సామర్థ్యం గల వడగళ్ళ వానతో సమానమైనదిగా భావించవచ్చు.

కాలుష్యం, అనైక్యత, యుద్ధోన్మాదం, దారిద్ర్యం, వెనుకబాటుతనం, అపరాధాలకు ఆధారం ఏమిటో వెదికితే వస్తువులను దానవ స్వార్థపరత్వం కోసం వినియోగించడం వలనే ఈ ఆపదలు ఉత్పన్నమయ్యాయని తెలుస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నాశనం చేయడంలో అసంయమనం, దుర్వ్యసనాలే ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. మనుష్యుల మధ్య నడిచే మోసం, దగా, కపటం మరియు విశ్వాసఘాతుకం వెనుక కూడా ఈ మానసిక స్థితే పనిచేస్తూ ఉంటుంది. ఇందులో కనిపించే అవాంఛనీయత అంతా వాస్తవానికి ఈ వికృత మానసిక స్థితి వరదానమే.

దోషం విజ్ఞానానిది కాదు, బుద్ధివాదానిదీ కాదు. ఎక్కువగా లభించిన వస్తువులనుకూడా ప్రస్తుత అనర్థానికి దోషులుగా చేయలేము. వికసించిన బుద్ధివాదం, విజ్ఞానం, వైభవం, నైపుణ్యాలను సదాశయంతో ఉపయోగించుకోగలిగితే అధః పాతాళములో కాక సముద్ర మధ్య నిలిచిఉండే కాంతి స్తంభం



తయారై ఉండేది. శ్రేష్టులు అని చెప్పబడే కొంతమంది లభించిన వస్తువుల ప్రయోజనాన్ని కొంతమంది వరకే అందించడానికి తొందరపడి ఉండకపోతే ఈ ప్రగతి జనులందరి సుఖసౌభాగ్యాలను అనేకరెట్లు పెంచి ఉండేది. నవ్వుతూ కవ్విస్తూ, ఆడుతూ - ఆడిస్తూ జీవించే సౌకర్యం ప్రతి ఒక్కరికీ లభించి ఉండేది. వికసించిన మానవ నైపుణ్యం వెనుకబడినవారిని ఇంకా దిగజార్చడం, సమర్థులను ఇంకా సంపన్నంగా తయారుచేసే కుట్రలలో సంలగ్నం కావడం సిగ్గుపడవలసిన విషయం.

వికృతులు చూడటానికి పైకి కనిపిస్తాయి. కాని వాటికి మూలం అంతరాళాల్లోని కుసంస్కారంతో పెనవేసుకొని ఉన్నది. ఈ రంగాన్ని సంస్కరించి, పోషించి, అభివృద్ధిపరచగలిగితే చింతన, చరిత్ర మరియు వ్యవహారాలు మారడంతోపాటే అత్యున్నత పరివర్తన కూడా సునిశ్చితమని అర్థం చేసుకోవాలి.

భగవంతుడు అసంఖ్యాక రిద్ధులు - సిద్ధుల భాండాగారం. వాటిలో ఆపదలు మరియు అవాంఛనీయతల నివారణకు మా సమగ్రశక్తి ఉంది. తల్లి తన బిడ్డను ఒడిలోకి తీసుకోవడం, గుండెకు హత్తుకోవడంలాంటి లాలింపులాగా అది మనిషితో ఘనిష్ట సంబంధం కోసం ఉవ్రూతలూగుతూ ఉంటుంది. మానవుడు కామం, తీవ్రకోరికలనే బొమ్మలతో ఆటలాడుతూ ఉంటాడు. కృతకృత్యుడిని చేయగలిగే ముద్దు మురిపాలనుంచి మోహం చాటు చేస్తాడు. దానిని సమీపంగా పిలవడానికి, దాని వారసత్వాన్ని పొందడానికి ఒక శుభ్రమైన సంస్కరించబడిన స్థానాన్ని ముందుగానే

నిర్ధారించుకోవాలి. ఆ స్థానం అతని అంతఃకరణ మాత్రమే కాగలదు.

అంతఃకరణలోని శ్రద్ధ, దివ్య, చేతన సంయోగాల ఉపలబ్ధినే దివ్య సంవేదన అంటారు. అది నూతన ఉల్లాసంతో, నూతన రూపంతో ఉదయిస్తుంది. ఇదే దాని యదార్థతకు గుర్తింపు. నమ్మకాన్నయితే ప్రతిభావంతులలో కూడా అంకురింపజేయవచ్చు. చిత్రపటాలను చూసి కూడా ప్రియజనులను స్మరించుకోవచ్చు. అయితే నిజమైన కలయిక ఎంత ఉల్లాసాన్ని నింపుతుందంటే దాని అనుభూతి అమృత నిర్ఘరిణి ప్రవాహంలాగా వెలువడుతుంది. ఈ అవగాహన కలుగగానే మనిషి కాయాకల్పం లాంటి స్థితికి చేరుతాడు. దీనివలన ప్రతి ఒక్కరిలో అహంకారం అంతరించిపోవడం కనబడుతుంది. సమగ్ర లోకచైతన్యం వారిలోపల ఘనీభూతమవుతుంది. అలాంటి స్థితిలో పరమార్థమే నిజమైన స్వార్థంగా తయారవుతుంది. ఇతరుల సౌకర్యాలే తమ సంతోషంగా తోస్తుంది. వారి సంతోషానికి కేంద్రం ఇతరుల సేవ - సహాయంలో ఘనీభూతమవుతుంది. అలాంటి వ్యక్తులు తమ చింతన, క్రియాకలాపాలను లోకకళ్యాణంలో, సత్ప్రవృత్తుల వృద్ధిలోనే నియోగిస్తారు. వ్యక్తిలో భగవంతుని సత్తా దిగితే మనిషిలో దేవత్వం ఉదయించినట్లుగా కనిపిస్తుంది. ఈ అవతరణ వ్యాపిస్తే భూమిమీద స్వర్గఅవతరణ పరిస్థితులు సర్వత్రా వ్యాపించినట్లు కనబడుతుంది.



## 7. ఒకే ప్రత్యామ్నాయము - భావ సంవేదన

అద్దాన్ని సుత్తితో పగులగొడితే అది చిరచిరలాడుతూ ముక్కలుగా చెల్లాచెదరవుతుంది. కాని సరియైనచోట కావలసిన విధంగా ముక్కలుగా విభజించలేము. పెద్దరాతి బండలను ఛేదించాలంటే వజ్రపుమొన ఉన్న బర్మాతోనే పని జరుగుతుంది. పర్వతాలలో సొరంగాలను త్రవ్వాలంటే డైనమైట్లు అవసరమవుతాయి. గడ్డపారలతో త్రవ్వుతూ ఉండటం వలన విజయం సందిగ్ధంగానే ఉంటుంది.

ప్రస్తుతం వ్యాపించి ఉన్న అసంఖ్యాక అవాంఛనీయతలతో యుద్ధం చేయాలంటే వాడుకలో ఉన్న ఉపాయాలు సరిపోవు. దారిద్ర్యమే అన్ని ఆపదలకు ఏకైక మూలం అని చెబితే సరిపోదు. సర్వసాధారణ ప్రజలు కోరిన సంపదలతో నిండే విధానం ఏదైన సూటి మార్గాన్ని తయారుచేయగలిగినప్పుడే దీనికి సమాధానం లభిస్తుంది. ఇది సాధ్యంగా కనబడదు. అదే విధంగా ఉన్నత విద్యావంతులు, నిపుణులు అని చెప్పబడేవారు తమ ప్రత్యేకతలను దురుపయోగం చేయరని, ఆర్జించిన యోగ్యతల ప్రయోజనాన్ని సాధారణ ప్రజలకు చేరవేస్తారనేది కూడ అసాధ్యంగానే తోస్తుంది. వారు కపటంతో సమస్యలను నిర్మిస్తారు. సంపద ద్వారా లభించే సౌకర్యాలను ఎవరూ వద్దనలేరు. అయితే పొందిన వాటన్నింటినీ సద్వినియోగం చేస్తారని విశ్వసించలేము.

దానికి దుర్వ్యసనాలు, ఆతంకవాదుల అనాచారాలే కారణం.

వర్తమాన కష్టాలను నివారించడానికి సాధారణంగా సంపద, శక్తి, ప్రతిభలను ఆశ్రయిస్తుంటాము. ఈ మూడింటి వంకే నోరు తెరిచి ఆశగా చూస్తుంటాము. అయినా కూడా గడచిన కాలంలో జరిగిన దానిని బేరీజు వేసుకుంటే నిరాశే మిగులుతుంది. ఎక్కడ ఈ మూడింటిని అధిక మొత్తంలో కూడబెట్టడం జరిగిందో అక్కడే ఒక రకమైన ఉన్మాదం ఉత్పన్నమైంది. ఈ సగంపిచ్చి మానసికదశలో లోకులు సదుపాయాల పెంపుదల పేరుతో దురుసుగా ప్రవర్తించి తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. తమ వారి ప్రయోజనం కోసమే వారి సంపాదన ఖర్చవుతూ ఉంటుంది. సత్ప్రవృత్తుల సంవర్ధనలో కాస్తోకూస్తో ఉపయోగపడవలసిదంతా డాబు, దర్పం, అహంకార ప్రదర్శనలోనే వ్యయమైపోతోంది. వైభవం కూడా మత్తు పదార్థాల లాగా తక్కువ ఉన్మాదాన్నేమీ ఉత్పన్నం చేయడం లేదు. ఆ మత్తులో అధికాధికంగా కూడబెట్టడం, అపవ్యయం, లాంటి ఉన్మాద ఆచరణే కనిపిస్తూ ఉంది. ఇలాంటి స్థితిలో పైన చెప్పిన త్రివిధ సమర్థతలను పెంచి, పోషించినంత మాత్రాన ప్రస్తుత కష్టాలు తీరతాయని నిర్ణయానికి రావడం చాలా కష్టం.

నిజమేమిటంటే సామర్థ్యం రాగానే బలవంతులమని చెప్పుకొనే వారు అందరూ ఆపదలను, కలహాలను నలువైపులా ఉత్పన్నం చేశారు. కాలుష్యాన్ని పెంచిపోషించే కార్ఖానాలను సంపన్నులైన వారే ఏర్పాటుచేశారు. వారే నిరుద్యోగాన్ని, పేదరికాన్ని పెంచుతూ వచ్చారు. ఉగ్రవాదం, ఆక్రమణ, అనాచారాలలో లగ్నమైన వారు బలవంతులే. ఖరీదైన మాధ్యమాల ద్వారా యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టడం వారికే సాధ్యమవుతుంది. ప్రతిభావంతులని చెప్పబడే వైజ్ఞానికులు మృత్యుకిరణాలను ఆవిష్కరించారు. కాముకత, భూమినుండి ఆకాశానికి ఎగరడం వెనుక కళాకారులమని చెప్పుకునేవారి రచనలే పని చేస్తున్నాయి. అశ్రద్ధకు (అవిశ్వాసము - అనాస్థా) జన్మనిచ్చిన శ్రేయస్సు తెలివిగలవారికే దక్కుతుంది. మత్తుపదార్థాలను ఇంటింటికీ చేరవేసే చాతుర్యం ధనికుల స్వేచ్ఛాచారాన్ని తెలియజేస్తోంది. ఇలా చర్చించుకుంటూపోతే విద్యావంతులు, బలవంతులు, సంపన్నులు, ప్రతిభాశీలురు అనే అతిచిన్న చతుష్టయము కొద్దిసమయంలోనే ఈ అనర్థాలను తీసుకొచ్చారని తెలుస్తుంది.

ఇక్కడ సాధన సంపదను నిందించడమూ లేదు. బలహీనతకు శాలీనతనే కిరీటం పెట్టడం లేదు. వెనుకబాటుతనాన్ని తొలగించడానికి ఇదే ఏకైక ఉపాయం కాదని మాత్రమే చెబుతున్నాము.

మానసికస్థితే పరిస్థితులకు జన్మదాత్రి అన్న విషయాన్ని వేలసార్లు తెలుసుకోవాలి. లక్షల సార్లు తెలియజేయాలి. అందువలన పరిస్థితులలోని ఆపదలను పూర్తిగా మార్చాలంటే ప్రజల మానసిక స్థితిలో దూరదృష్టితో కూడిన వివేకాన్ని

ఉదయింపజేసి అభివృద్ధిపరచి లోతుగా ప్రవేశపెట్టాలి. ఇక్కడ మానసిక క్షేత్రం మరియు బుద్ది సంస్థానం కూడా స్వతంత్రంకావనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. భావనలు, ఆకాంక్షలు, నమ్మకాల ఆధారంగా వాటి దిశాధారను నిర్మించుకోవాలి. వాటి ఆదర్శవాద ఉత్కృష్టస్వరూపం అంతఃకరణలో భావ-అనుభూతులుగా (సంవేదనలుగా) ఉంటాయి. ఈ సూత్రము పరిష్కృతమైతే వ్యక్తి ఋషిగా, దేవమానవుడుగా తయారుకాగలుగుతాడు. ఈ ఏకైకతత్వం ఎంత సమర్ధవంతం అంటే ఇతర అసమర్ధతలు ఎన్నున్నా కేవలం ఈ ఒంటరి శక్తి ఆధారంగానే తనకేగాక సమస్త ప్రపంచానికి కాయకల్పం చేయవచ్చు. ఇరవై ఒకటవ శతాబ్ది ఉజ్వల భవిష్యత్తుకు ఏదైనా ఖచ్చిత ఆధారం ఉందీ అంటే అది ప్రజల భావ - సంవేదనలను ఉత్కృష్టంగా, ఆదర్శవంతంగా, ఉదాత్తంగా తయారుచేయడమే. ఈ సదాశయ వృద్ధి ఏ స్థాయికి చేరాలంటే తను అందరి వాడు, అందరూ తనవారు అని గుర్తించే స్థితికి పరిపక్వత చెందాలి.

సంపద ప్రపంచంలో ఏ అనుపాతంలోఉందంటే, కలిసి దానిని పంచుకొని తినేరీతిని అలవరచుకొంటే అందరూ సాధారణ నాగరికుల లాగా జీవించగలరు. దీనితోపాటు పెరిగిన శ్రమ ఆధారంగా ఇంతకంటే ఎక్కువ ఆర్జించగలిగితే దానిని వెనుకబడిన వారిని ఉద్ధరించడానికి, దిగజారుతున్న వారిని కాపాడడానికి, సమున్నతమైన సత్ప్రవృత్తుల పెంపుదలను ప్రోత్సహించడానికి



వినియోగించాలి.

అనావశ్యక సంపాదన కోరిక అదుపు తప్పితే అది అనేకానేక రంగు రూపాలు గల అనాచారాలను వ్యాపింపజేసి, విస్తృతపరిచి, ప్రచండంగా మారుతూ అనర్ధకారక సంరచనల్లో మునిగి తేలుతుంది. ఆవాంఛనీయతలతో పోరాడి విజయం సాధించాలంటే కోరికలను తగ్గించుకోవడం ఒకటే మార్గం. ఏ కొరత వలన ప్రజలు దిగులుగా ఉంటారో దానిని అధిగమించే ప్రతిభ వారిలో ఉదయించాలి. అప్పుడే వారికాళ్ళమీద వారు నిలబడి దౌడు తీస్తూ విజయం సాధించగలుగుతారు.

ఆర్ధికదానాలు చేయవద్దని చెప్పడం లేదు. దిగజారుతున్న వారిని లేవదీయడానికి సహకారం అందించాలని చెబుతున్నాము. మనిషి తనకు తాను సమర్ధుడు, పరిపూర్ణుడు అని మాత్రమే చెబుతున్నాము. ఆత్మవిశ్వాసాన్ని, శ్రమశీలతను జాగృతం చేస్తే యాచన అనే ప్రశ్నే తలెత్తదు. కొరతను, అవ్యవస్థను పూరించడానికి కావలసినంత సంపద లభిస్తుంది.

21 వ శతాబ్దం భావసంవేదలను ఉదయించి, ఉదయింపజేసే అవధి. నిర్లక్ష్యం చేయబడిన ఈ రంగాన్ని ఆకుపచ్చగా తయారుచేసే నిష్టావంతులైన తోటమాలీలుగా మనం తయారుకావాలి. విశ్వఉద్యానవనం ఈ ఆధారం మీదే పచ్చగా, పూలు పళ్ళతో సువాసనలు వెదజల్లగలుగుతుంది. అది స్వర్గలోక నందనవనంతో సమానమైనదిగా కనిపించినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

## 8. దానవత్వం కాదు దేవత్వాన్ని వరించండి

సృజన మరియు వినాశనం, ఉత్థాన - పతనాల శక్తులు ఈ ప్రపంచంలో నిరంతరం తమ తమ పనులు చేయిస్తూ ఉంటాయి. వీటినే దేవదానవులనీ, వాటి ప్రతిక్రియలనే స్వర్గనరకాలనీ కూడాచెప్పవచ్చు. ఈ రెంటిలో తన తెలివి తేటలతో దేనినో ఒక దానిని ఎన్నుకొని తద్వారా ఉత్పన్నమయ్యే సుఖ-శాంతుల లేదా పతన పరాభవాలను అనుభవించే అవకాశం మనిషికే ఇవ్వబడింది. లేవాలా, పడిపోవాలా అన్నది నిర్ణయించుకున్న తరువాత తదనుగుణంగా సహకారం-సదుపాయాలు ఈ ప్రపంచంలో ఎక్కడికక్కడ లభిస్తుంటాయి. ఇష్టానుసారంగా వాటిని అంది పుచ్చుకోనూ వచ్చు లేదా మొట్టికాయలు వేసి పారద్రోలవచ్చు. ఈ శక్తి కారణంగానే మనిషి తన భాగ్యానికి తానే నిర్మాత మరియు భవిష్యతకు అధిష్టాత అని కూడా చెప్పవచ్చు. తన లేక తన సముదాయం మరియు ప్రపంచంకోసం ఆపదలను లేదా సంపదను ఆర్జించడం వారి వారి ఆకాంక్షలు - ఇష్టాలమీద ఆధారపడి ఉంటుంది.

సాధారణంగా మనిషి విజయాల శ్రేయస్సును తను తీసుకొని హాని లేదా అపకీర్తి వచ్చినప్పుడు ఆదోషాన్ని ఇతరులమీదకు తోసివేస్తూ ఉంటాడు, కాని యదార్థం తన స్థానంలో స్థిరంగా ఉంటుంది. దీనిని ఆత్మవంచనగా చెప్పవచ్చు. అయితే మార్పు-పరివర్తన తీసుకొని రాగలిగే శక్తి వారిలో లేదు.



విషయం ఈనాటి పరిస్థితుల సందర్భంలో వాటికి కారణాలను తెలుసుకుని సమాధానాలు పొందడం గురించి లోతుగా అధ్యయనం చేసిన మీదట అర్థం అయ్యేదేమిటంటే మనుషులే తమకు కావలసిన స్థాయి పరిస్థితులకు ఆహ్వానం పలుకుతూ ఉంటారు. ఎవరైనా ఏమి చేయగలరు? హానిని లాభంగా, లాభాన్ని హానిగా భావించే మాన్యతను పెంచుకుంటే ఎవరు ఏమి చేయగలరు? కురూపి ముఖాన్ని చూసుకుంటూ ఆ ఆక్రోశాన్ని అద్దం మీద చూపవచ్చు. కాని దీనిద్వారా ముఖంమీద ఉన్న మచ్చని లేక కురూపాన్ని తొలగించలేము. కష్టాలకు కారణం-అందుకు సమాధానం మనలోనే వెతుక్కోవడం మంచిది. ఉత్కృష్టత ఇష్టమైతే దానికి తయారీరూపంలో ఆత్మశక్తిని తదనుగుణ్యంగా తయారుచేసుకోవడానికి మన శ్రమను నియోగించాలి.

పనులు శరీరం ద్వారానే జరుగుతాయి. దాని గురించిన ఆలోచనా పులగం మస్తిష్కంలో పక్వమవుతుంది. కాని ఈ రెండింటికి అవసరమైన ప్రేరణ ఇచ్చే శక్తిని ప్రసాదించే ప్రక్రియ అంతరాళాల లోతుల్లో ప్రారంభమవుతుంది. అగ్నిపర్వతం బ్రద్దలవడం, భూకంపాల్లాంటి ఘటనల ఉత్పత్తికి మూలం వాస్తవానికి భూగర్భలోతుల్లోనే ఉంటుంది. మేఘాలు మన పొలాల్లో, వాకిట్లోనే కురిసినా వాస్తవానికి దాని ఉత్పత్తి కారణ సముద్రంనుండి ఎగిరి వచ్చే ఆవిరియే.

మంచి చెడుల విషయంలో కూడా ఇలానే ఆలోచించ

గలగాలి. పనిచేయడంలో, ప్రణాళికలు తయారు చేయడంలో శరీరం, మస్తిష్కం ఎంతో పనిచేయడం చూడవచ్చు. కాని ఈ తంత్రం అంతా ఎక్కడినుంచి వచ్చింది? ఇది తెలుసుకోవాలనే ఉత్సుకత ఉంటే అంతః చేతనలో దాగిఉన్న ఆకాంక్షలను సూత్రధారులుగా గుర్తించవలసి ఉంటుంది.

విజ్ఞానం కాలుష్యాన్ని వెదజల్లే పెద్దపెద్ద పరిశ్రమలను నిర్మిస్తే సరే. కాని వాటిద్వారా వెలువడుతున్న విషం మరియు నిరుద్యోగ భూతం మీద కూడా దృష్టి నిలపాలి. ఈ ప్రశ్న ఉదయించకపోయి ఉండదు. కాని ఆ ప్రణాళికలను అమలుచేసేవారి అంతరాళాల్లో అధిక ధన సంపాదన కాంక్షే ప్రధానంగా ఉంటుంది. హానికారక ప్రతిక్రియ యొక్క ఆలోచన వచ్చినపుడు సాధారణ మానవులతో మనకు పని ఏముందనే ఛీత్కార భావం వారిలో మెదిలి ఉండవచ్చు. వారిలాభం గురించి ఆలోచించడమే వారి సంతోషం.

సాహిత్య రచయితలకు, సినిమాలు తీసే వారికి వారి లాభమే ప్రధానంగా కనబడి ఉండవచ్చు. లేకపోతే ప్రచార సాధనాలలో అవాంఛనీయతను చూపించినప్పుడు వేలసార్లు ఆలోచించి సొంత లాభాన్ని ఆర్జించే అత్యుత్సాహంతో ప్రజల మనస్సులను వికృతంగా తయారుచేసి ప్రమాదాన్ని ఉత్పన్నం చేయలేరుగదా!

యుద్ధోన్మాద వాతావరణాన్ని తయారుచేయడం, సరంజామాను సేకరించడంలో ఒక వర్గానికి మాత్రమే లాభం కనపడి ఉంటుంది. లేకపోతే ఆక్రమణ, ప్రత్యాక్రమణలతో అసంఖ్యాక మనుషుల, కుటుంబాల భయంకర నాశనం వారికి



కనబడేది. కాని అలా జరగడం లేదు. వారు తమను సర్వసమర్థులుగా, సర్వ సంపన్నులుగా తయారుచేసుకోవాలనే శోషణ ఉన్మాదం నుండి ఆక్రమణవరకు అనేక కుతంత్రాలను రచిస్తూ ఉంటారు. ఇంతటి దుస్సాహసం తమ చైతన్యాన్ని క్రూరంగా మార్చుకొన్నపుడే సాధ్యమవుతుంది. ఇతరులంతా దీని వల్ల భారీగా కష్టములను భరించవలసివస్తుందన్న ఆలోచనను పక్కన పెట్టినప్పుడే అపరాధులు, ఆక్రమణదారులు, ఉగ్రవాదులు తయారవుతారు.

మత్తు పదార్థ ఉత్పాదకులు, వ్యాపారులు, దొంగలు తమ వ్యక్తిగత లాభం ఏవిధంగా అసంఖ్యాక ప్రజలను నాశనం చేస్తుందని ఊహించగలిగితే, అలాంటి అనుభూతులు వారి అంతరాళాల్లో మొగ్గ తొడిగితే వారు ఖచ్చితంగా ఈ అనర్థాలనుండి చేతులు వెనక్కి తీసుకొని తమ జీవన ఉపాధికి వేలాది ఇతర మార్గాలను అన్వేషించగలిగేవారు.

పశుపక్ష్యాదులను భక్షించేవారి మనసులో ఆ అమాయక ప్రాణులలాగే మనం ఎంత భయంకర బాధను అనుభవిస్తూ ప్రాణాలను విడుస్తామోనని ఆలోచన ఏమాత్రం వచ్చినా ఎలా మాంసభక్షణ చేయగలరు? ఆ భయాన్ని సొంత అనుభూతులతో జోడించగలిగేవారు బహుశా కత్తిని నిర్దయగా ప్రయోగించలేరు.

స్త్రీల మీద ప్రజనన భారాన్ని మోపే భర్తలని చెప్పబడే మహోదయుల, తమ సహధర్మచారిణి పట్ల తాము వ్యవహరిస్తున్న తీరును, వారిని పెడుతున్న బాధలను గుర్తుకుతెచ్చుకుంటే తమ

స్వేచ్ఛాచరణను అంతటితో ఆపివేయవలసిందే. సొంత ఆనందం అనుభవించే ముందు దాని భావి పరిణామం ఎలా ఉంటుంది అనేదికూడా ఆలోచించాలి. తన ఆర్థిక వినాశనం మరియు పిల్లల భావిజీవితానికి తనదే బాధ్యతగా గుర్తించి ఇష్టానుసార వ్యవహారాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి.

దోష - ఘటనలను చూస్తూ నిశ్చితంగా ఉండకూడదు. ఈ అవాంఛనీయ సంఘటనల ప్రవాహం ఏ భావక్షేత్ర వికృతి కారణంగా ఉత్పన్నమవుతుంది. దానిని ఆపడానికి ఫలప్రదమయ్యే ప్రయత్నాలు ఎలా చేయాలి అనేది కూడా ఆలోచించాలి.

అనుభూతులలో కరుణ అనేది ఉంటే ఇతరులు కూడా మనలాగే కనిపిస్తారు. తెలివైన వారెవరూ తమవారిపై దాడి చేయరు. అలాగే తమకు హాని జరుగుతుంటే సహించలేరు. ఇదేవిధంగా ఈ ఆత్మభావన సమాజమంతటా విస్తరిస్తే ఎవరికైనా హాని తలపెట్టాలనీ, సతాయించాలనే ఆలోచనే కాళ్ళు, చేతులను వణికిస్తుంది. ఛాతిలో హృదయం అనే వస్తువేదో ఉన్నవారు ఎవరూ తమని తాము రాక్షసులుగా క్రూరంగా తయారుచేసుకోవడానికి సిద్ధపడరు. తమ క్రియలు, ఆలోచనలను యాంత్రికంగా మార్చుకోకుండా, వాటిలో ఆత్మశక్తిని కూడ కలిపితే ఆత్మీయత, సహకారం, సేవాసాధనాలకు నిరంతరం వ్యాకులపడుతూ ఉంటారు.

సమస్యలకు తాత్కాలిక సమాధానం మత్తుమందు సేవించి స్పృహతప్పినా దొరుకుతుంది. తెలివి, స్పృహ అనేదిలేకపోతే ఇక



సమస్య ఏముంది? ఇక దానికి సమాధానం వెతకడంలో మతలబు ఏముంది? కాని మానవ మహాత్మ్యం లోతుగా నాటుకుంటే తల్లిలాంటి వాత్సల్యం ప్రతి ఆత్మలో ఉదయిస్తుంది. హిత సాధనకాక మరేదీ ఆలోచనలలోకి రాదు. అప్పుడు అందరినీ ఉద్విగ్నతకు గురిచేస్తున్న చిక్కులు, ఇబ్బందులలో ఏది నిలబడలేదు.

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 5

# సత్యయుగ పునరాగమనము

ప్రథమ ముద్రణ : 2000 ప్రతులు
2008 - ఉగాది

మూల్యము : 7/-

అక్షరకూర్పు : శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతి లక్ష్మిగోపాల్, శ్రీమతి వల్లీప్రసాద్
డిజైన్ : వై.హెచ్.ఎస్.ప్రసాద్, హైదరాబాద్.

ప్రకాశకులు : హిందీ: యుగనిర్మాణయోజన,
గాయత్రీ తపోభూమి, మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1. ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2. ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)
4. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)
5. సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)
6. పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7. జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్ధసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్ధ్ సాధనా)
15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)
20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)